



# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, బుధవారం 10-08-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 277 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక మొహర్రం

**: సీఎం వైఎస్ జగన్**



**అమరావతి** : ముస్లిం సోదరులు పాటించే మొహర్రం త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మొహర్రం సందర్భంగా సీఎం జగన్ సందేశం విడుదల చేశారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీకగా పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని చెప్పారు. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

## ఆస్తులేవీ లేవు..

**ఉన్న కాస్త స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ప్రధాని**



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఆస్తులు గతేడాది కంటే కాస్త పెరిగాయి. తన వద్ద ఉన్న భూమిని విరాళంగా ఇచ్చేయ డంతో ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ రూ.2.23 కోట్లుగా ఉంది. ఏటా ఆస్తులు, అప్పులు వివరాలను వెల్లడిస్తున్న మోదీ.. ఈ ఏడాది మార్చి 31 నాటికి తన ఆస్తుల వివరాలను బహిర్గతం చేశారు. పీఎంవో వెల్లడించిన వివరాల ప్రకారం.. గతేడాదితో పోలిస్తే ప్రధాని ఆస్తులు రూ.26లక్షల మేర పెరిగాయి. మొత్తం ఆయన ఆస్తుల విలువ రూ.2.23 కోట్లుగా ఉండగా.. వీటిలో

తరువాయి 2లో..

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**దేశం కాకుండా మొత్తం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగే ఆదివాసీ దినోత్సవం**




అల్లూరి జిల్లా, విజయభాను, పాడేరు : పాడేరు స్థానిక తలర్సింగి ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రపంచ అదివాసి దినోత్సవం అట్టహాసంగా జరిగింది జోరువానలో సైతం బారి ఎత్తున పాల్గొన్న ఆదివాసీ ప్రజలు విద్యార్థులు ముఖ్య అధితులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పి రాజన్న దొర, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్,విశాఖ జడ్పి చైర్మన్ సుభద్ర,జిసిసి ఎం డి స్వాతి ,అరకు శాసన సభ్యులు ఫాల్గుణ,పాడేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కాంతిలాల్ దండే,రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ కుంభ రవిబాబు ఉన్నారు.

సభనుద్దేశించి అమర్నాధ్ మాట్లాడుతూ దేశం కాకుండా మొత్తం ప్రపంచం వ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండగే ఆదివాసీ దినోత్సవం అని ఇలాంటి పండగకు నన్ను ఆహ్వానించి నందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.పాడేరు మరియు అరకు శాసన సభ్యులు ఫాల్గుణ, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చెయ్యలేనంత ఘనత ఒక్క వై యస్ ఆర్ ప్రభుత్వం చేసిందని దీనికి కృతజ్ఞతగా వై యస్ జగన్మోహన్ రెడ్డికి ఆదివాసీల తరుపున కృతజ్ఞతలు తెలియకేస్తున్నామని అన్నారు.అనాటి మహాను బావులు త్యాగ పలమే ఈ రోజు మనం అనుభవిస్తున్న ఫలితం అని

తరువాయి 2లో..

## గణనీయంగా తగ్గిన కొత్త కేసులు



దిల్లీ: దేశంలో కరోనా వ్యాప్తి అదుపులోనే ఉంది. తాజాగా కొత్త కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. నిన్న 3.63 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 12,751 మందికి కరోనా సోకినట్లు తేలింది. ముందురోజు ఆ సంఖ్య 16వేలుగా ఉంది. ప్రస్తుతం పాజిటివిటీ రేటు 3.50 శాతానికి చేరింది.

24 గంటల వ్యవధిలో 16,412 మంది కోలుకున్నారు. కొత్త కేసుల కంటే రికవరీలే ఎక్కువగా ఉండటం సానుకూలాంశం. నిన్న 42 మరణాలు నమోదయ్యాయని మంగళవారం కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

### ఐదురోజులు తిరుమల యాత్ర

## వాయిదా వేసుకోండి..



**తిరుమల,** (విజయభాను న్యూస్) : ఆగస్టు 11 నుంచి 15వ తేదీ వరకు వరుస సెలవుల కారణంగా తిరుమలకు అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని తితిదే అంచనా వేస్తోంది. భక్తులు ప్రణాళిక బద్ధంగా దర్శనం, వసతిని ముందుగానే బుక్ చేసుకుని తిరుమలకు రావాలని కోరుతోంది. అధిక రద్దీ దృష్ట్యా ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల తల్లిదండ్రులు, వికలాంగులు తిరుమల యాత్ర వాయిదా వేసుకోవాలని తితిదే అధికారులు సూచిస్తున్నారు. వేసవి రద్దీ తగ్గినప్పటికీ, వారాంతం రద్దీతో పాటు వరుస సెలవులు ఆగస్టు 19 వరకు ఉన్నాయి. పైగా తమిళులకు పవిత్రమైన పెరటాసి మాసం సెప్టెంబరు 18న ప్రారంభమై అక్టోబరు 17న ముగుస్తుంది. ఈ మధ్య కాలంలో తిరుమలకు యాత్రీకుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. ఈ కారణంగా వృద్ధులు, చిన్న పిల్లల తల్లిదండ్రులు, వికలాంగులు తిరుమలకు పెరటాసి మాసం అనంతరం రావాలని తితిదే విజ్ఞప్తి చేసింది. అధిక రద్దీ ఉన్న రోజుల్లో యాత్రికులను వారి నిర్దేశిత సమయాల్లో మాత్రమే దర్శనానికి అనుమతించడం జరుగుతుందని తెలిపింది. యాత్రికులు శ్రీవారి దర్శనం కోసం తమ వంతు వచ్చే వరకు కంపార్ట్‌మెంట్లలో, క్యూ లైన్లలో చాలా గంటలు వేచి ఉండటానికి సంసిద్ధత, ఓపికతో రావాలని తితిదే ఒక ప్రకటనలో తెలిపింది.

## ఎవరినీ వదిలేది లేదు

**: మంత్రి తానేటి వనిత**



రాజమండ్రి, (విజయభాను న్యూస్) : ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంపై ఏపీ హోం మంత్రి తానేటి వనిత స్పందించారు. మంత్రి వనిత మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వీడియో మార్ఫింగ్ అని ఎంపీ గోరంట్ల మాధవ్ ఫిర్యాదు చేశారు. దీంతో, గోరంట్ల మాధవ్ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాము. తప్పు చేస్తే ఎంపీ గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకుంటాము. ఇది రాజకీయ కుట్రలా ఉందనే అనుమానాలు ఉన్నాయి. కుట్రకు పాల్పడితే ఎవరినీ వదలేది లేదు. టీడీపీ హయంలో మహిళలపై ఎన్నో దారుణాలు జరిగాయి. కొందరు పెయిడ్ ఆర్టిస్టులు ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆదివాసీలకు సీఎం జగన్ శుభాకాంక్షలు



**అమరావతి,** (విజయభాను న్యూస్) : కొండ కోనల్లో ఉంటూ ప్రకృతిని కాపాడుతున్న అడవి బిడ్డల కు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. 'గిరిపుత్రుల జీవనశైలిని కాపాడుతూ సంక్షేమాభివృద్ధికి మన ప్రభుత్వం కృషి చేస్తోంది. గిరిజనులకు ప్రాధాన్య మిస్తూ కొత్తగా రెండు జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాం' అని సీఎం వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. కొండకోనల్లో ఉంటూ ప్రకృతిని కాపాడుతున్న అడవి బిడ్డలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు. గిరిపుత్రుల జీవనశైలిని కాపాడుతూ సంక్షేమాభివృద్ధికి మన ప్రభుత్వం కృషి చేస్తోంది. గిరిజనులకు ప్రాధాన్యమిస్తూ కొత్తగా రెండు జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాం






# ఉత్తర కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన..




అమరావతి/విశాఖపట్నం. (విజయభాను న్యూస్) : కొద్దిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా వాయువ్య బంగాళాఖాతానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారి స్థిరంగా కొనసాగుతోంది. దీని వల్ల ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక, రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరం వెంబడి 45-55 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ క్రమంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. భారీ వరదల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో, అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కాగా, పెరుగుతున్న వరద ప్రవాహం కారణంగా గోదావరి నీటిమట్టం 55 అడుగులకు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో, గోదావరి పరివాహక ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎగువ నుంచి గోదావరిలోకి 9,35,465 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. మరోవైపు.. తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరిలో నీటి మట్టం 9.8 అడుగులకు చేరుకుంది. 7 లక్షల 26 వేల క్యూసెక్కుల నీరు బ్యారేజ్ నుండి సముద్రంలోకి చేరుతోంది. డెల్టా కాలువలకు 6 వేల క్యూసెక్కుల నీరు సరఫరా అవుతున్నట్టు అధికారులు తెలిపారు.

# ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

## - పాపాహెూం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ



డాబాగార్డెన్స్(విజయభాను న్యూస్): ప్రముఖ సినీ నటుడు మహేష్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. సిటీ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ.. మహేష్ బాబుల ఫ్యాన్స్ (సరస్వతి పార్క్) ఆధ్వర్యంలో పాప హెూమ్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా పిల్లలకు భోజనం, పండ్లు, చాక్లెట్లు, బిస్కట్లు, తదితర సామగ్రి పంపిణీ చేశారు.. ముఖ్య అతిథిలుగాఅప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు సంపెంగ శ్రీనివాసరావు గంట్ల శ్రీనుబాబు లు పాల్గొని తొలుత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కృష్ణ,మహేష్ బాబుల జీవితాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. వారు. తీసిన సినిమాలు ఎన్నో సందేశాత్మకమైనవన్నారు... ప్రజలకు ఉపయోగపడే రీతిలో సినిమాలు తీయడం వారి గొప్పతనానికి నిదర్శనం అన్నారు.. తాము సంపాదించిన సంపాదనలో కొంత భాగం సేవలకు కేటాఇంచ డంతో పాటు అనేక గ్రామాలను దత్తత తీసుకున్న ఘనత కృష్ణ మహేష్ బాబులకే చెందుతుందన్నారు.. ఈ కార్య క్రమంలో ప్రెసిడెంట్ : డోప్ప రమణ సెక్రటరీ : కె. సోంబాబు వైస్ ప్రెసిడెంట్ : జె. గణేష్ .వర్కింగ్ ప్రెసిడెంట్. మన్యాల శ్రీనివాస్, కె. కమల్ కుమార్ వి. బుజ్జి, బొట్ట వెంకటప్పారావు, కేబుల్ శ్రీను, జన చైతన్య శ్రీను, వాసు బాబు,తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# ఆస్తులేవీ లేవు..

అధికంగా బ్యాంకు డిపాజిట్ల రూపంలోనే ఉన్నాయి. మోదీకి ఎలాంటి స్థిరాస్థులూ లేవని పీఎంవో స్పష్టంచేసింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న కొంత నివాసయోగ్యమైన భూమిలో తన వాటాను దానంగా ఇచ్చినందున ఆయనకు స్థిరాస్తులేమీ లేవని తెలిపింది. బాండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ రూపంలో మోదీకి పెట్టుబడులు లేవని, ఆయనకు సొంత వాహనం కూడా లేదని వెల్లడించింది. కానీ ఆయనకు నాలుగు బంగారం ఉంగరాలు ఉండగా.. వాటి విలువ రూ.1.73లక్షలుగా ఉంటుందని డిక్లరేషన్‌లో పేర్కొంది. అయితే, మార్చి 31 2021 నాటికి మోదీ వద్ద ఉన్న రూ.1.1 కోట్ల విలువ చేసే ప్లాట్‌ను విరాళంగా ఇవ్వడంతో ప్రస్తుతం ఆయన వద్ద ఎలాంటి స్థిరాస్తులు లేవని పేర్కొంది. దీంతో ఈ ఏడాది మార్చి 31 నాటికి మోదీ మొత్తం ఆస్తుల విలువ రూ.2,23,82,504లుగా ఉన్నట్టు తెలిపింది. 2002 అక్టోబర్‌లో మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో మరో ముగ్గురు వాటాదార్లతో కలిసి కొనుగోలు చేసిన నివాసయోగ్య భూమి (సర్వే నంబర్ 401/ఎ)లో ఒక్కొక్కరికి 25శాతం సమాన వాటా ఉందని.. దాన్నే మోదీ విరాళంగా ఇచ్చినట్టు తెలిపింది. దీంతో ప్రస్తుతం మోదీ చేతిలో రూ.35,250నగదు, పోస్ట్ ఆఫీస్‌లో రూ.9,05,105 విలువ చేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లతో పాటు రూ.1,89,305 విలువ చేసే జీవిత బీమా పాలసీ ఉన్నట్టు పేర్కొంది. మరోవైపు, ప్రధానితో పాటు తమ ఆస్తుల వివరాలు వెల్లడించిన కేబినెట్ మంత్రుల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు రూ.2.54కోట్ల విలువ చేసే చరాస్తులు ఉండగా.. రూ.2.97 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. మొత్తం 29 మంది కేబినెట్ మంత్రులు ఉండగా.. గత ఆర్థిక సంవత్సరంలో తమ సొంత, వారిపై ఆధారపడిన వారి ఆస్తులు ప్రకటించిన వారిలో ధర్మేంద్ర ప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, ఆర్‌కే సింగ్, హర్‌దీప్‌సింగ్ పురీ, పురుషోత్తం రూపాలా, జి.కిషన్ రెడ్డి ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కేబినెట్ మంత్రిగా పనిచేసి, గత నెలలోనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసిన ముక్తార్ అబ్బాస్ నఖ్వీ కూడా తన ఆస్తుల వివరాలను ప్రకటించారు.

# ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కో ఆప్షన్ సభ్యులు సేనాపత్తి అప్పారావు,14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, బాక్సర్ రాజు,పోతుసత్యనారాయణ,వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,షేక్ బాబ్జి,గోవింద్,చిరంజీవి,గాలి ప్రసాద్,చిన్న, కృప,తదితరులు పాల్గొన్నారు.

# ఆంబోతులు బట్టలిప్పి తిరుగుతుంటే చూస్తూ ఉండాల్సి వస్తోంది

అమరావతి: హిందూపురం వైకాపా ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఓ వెధవపని చేసి బహిరంగంగా ఎవ్వరం తిరగలేమన్న ఆయన.. సిగ్గులేని వాళ్లే చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు కులమతాలను అడ్డం పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. ఆంబోతులు బట్టలిప్పి తిరుగుతుంటే చూస్తూ ఉండాల్సి వస్తోందని ధ్వజమెత్తారు. తప్పు చేసిన వారిని సీఎం మందలించి, దండిస్తే మిగిలిన వాళ్లకు భయం వస్తుందన్నారు. జగన్‌రెడ్డి ఉదాసీనత వల్లే రాష్ట్రంలో అత్యాచారాలు, దాడులు, భూ కబ్జాలు పెరిగిపోతున్నాయని దుయ్యబట్టారు. సంఘ విద్రోహశక్తులు పేట్రేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీలే పోలీసులను చంపే పరిస్థితి రాష్ట్రంలో ఉండటం దుర్మార్గమన్నారు.

గిరిజనుల సంపదను కొల్లగొడుతున్నారు..

ముఖ్యమంత్రి జగన్ గిరిజనులకు గోరంత చేసి కొండంత దోచేస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవాల్లో చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎస్టీ నేతలు, గిరిజనులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్టీఆర్ జీవో 3 తీసుకొస్తే.. జగన్ ప్రభుత్వం దాన్ని కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి గిరిజన సంపదను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. గిరిజనుల కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన 18 సంక్షేమ కార్యక్రమాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని చంద్రబాబు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

అన్నారు. అనగవారి వర్గాలకు ముందుకు తీసుకొని వెళ్లిన ఘనత ఒక్క వై యస్ ఆర్ ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు.అనంతరం ముఖ్య అతిధి ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ ఇంతచక్కటి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యి ఉంటే ఎంతో బాగుండునని కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో రాలేకపోయారని అన్నారు.అందరికి ఆదివాసీ శుభాకాంక్షలు తెలిజేస్తున్నానని అన్నారు.ఒక గిరిజన బిడ్డగా పుట్టినందుకు ఎంతో గర్విస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి,ఎస్పీ సతీష్ కుమార్,సబ్ కలెక్టర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తోపులాటలు జరగకుండా పాడేరు పోలీస్ వారు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అల్పాదాయ వర్గాల ఆనందమే ప్రథమ ధ్యేయం

*- లింగాలవలస లో రెవెన్యూ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాదరావు*

*- వర్షంలోనూ సాగిన గడపగడపకూ మన ప్రభుత్వం*



శ్రీకాకుళం , (విజయభాను న్యూస్) : అంపోలు-2 సచివాలయం పరిధిలోని లింగాలవలసలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్పాదాయ వర్గాల ఆనందమే తమ ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుసుకుని, తద్వారా ఏమయినా తప్పులు ఉంటే దిద్దుకుని, పాలన సంబంధ నిర్ణయాల్లో మార్పులు అవసరం అయితే చేసుకుని, ఏడాది పాటూ దీనిని నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అంతేకాదు ఈ గ్రామం నన్నెంతో ప్రేమించినటువంటి గ్రామం. ఇక్కడి వారంతా నన్నొక బంధువుగా చూసుకుంటారు. ఇక్కడి వ్యవసాయానికి వంశధార నీళ్లు ఇచ్చాం.అదేవిధంగా లిఫ్టు ఇరిగేషన్ స్కీంలు కూడా ఇంప్లిమెంట్ చేశాం. ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం పాలన చేస్తోంది. రాజ్యాంగంలో చెప్పిన విధంగా అందరి అవసరాలు తీర్చే విధంగా, బీద వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేవిధంగా చర్యలు చేపడుతూ, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నాం. వైఎస్సార్సీపీ కి ఓటు వేయమని అడిగే ముందే ఇవన్నీ చెప్పాం.. చెప్పిన మేరకు మూడేళ్ల కాల వ్యవధిలో తొంభై అయిదు శాతానికి పైగా హామీలు అమలు చేశాం. సంక్షేమ పథకాలు అమలు చేసి మూడేళ్లు అవుతుంది కనుక మీ అభిప్రాయం ఏంటన్నది తెలుసుకునేందుకే గడపగడపకూ మన ప్రభుత్వం అనే ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం దిద్దాం. పథకాలు అందుకున్న చాలా మంది ఏ పథకం ద్వారా ఎంతొచ్చింది.. ఏ మేరకు లబ్ధి చేకూరింది అన్నవాటిపై కుటుంబ సభ్యులందరికీ అవగాహన ఉండడం లేదు. యాభై ఇళ్లకో, వంద ఇళ్ల కో పనిచేసే వలంటీర్లు దృష్టి సారించి గ్రామీణ ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. పథకాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. అదేవిధంగా పథకాల అమలులో లంచగొండితనంకు తావేలేదు. దీనిని చాలా మంది అంగీకరించలేరు కానీ ఇదే వాస్తవం. లక్షా 65 వేల కోట్ల రూపాయలు కేవలం పథకాల అమలుకే మూడేళ్ల కాల వ్యవధిలో వెచ్చించాం. ఇవన్నీ అంగీకరించలేక టీడీపీ అసత్య ప్రచారం చేస్తోంది. ధరలకు సంబంధించి అసత్య ప్రచారం నిర్వహిస్తోంది. ఒక్కసారి ధరల విషయమై పొరుగు రాష్ట్రాలతో పోల్చి చూడండి. అక్కడ ఏ మేరకు ధరలున్నాయో ఒక్కసారి అడిగి చూడండి. మన దేశానికి అవసరం అయ్యే వంట నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఫారెన్ ఎక్స్ఛేంజ్ ద్వారానే ఇవన్నీ సాధ్యం అవుతాయి. ధరలు దేశ వ్యాప్తంగా ఒకే విధంగా ఉన్నాయి. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. అదేవిధంగా పెట్రో, డీజిలు రేట్లు దేశమంతటా పెరుగుతున్నాయి. ఇవి కూడా బయట నుంచి వచ్చేవే. ఈ ధరలు కూడా ఒక్కసారి మిగతా ప్రాంతాలతో పోల్చి చూడండి. మాకు ఓటేసినా వేయకపోయినా అన్ని కుటుంబాలకూ అన్నీ వర్తింప జేస్తున్నాం. అంటే సంక్షేమ పథకాల అమలులో వివక్షకు తావే లేదు. ఒకప్పుడు ఇక్కడి కూలీలు పనుల కోసం ఉపాధి కోసం పట్టణానికి వెళ్లేవారు. క్యారేజీలు కట్టుకుని ఉదయం ఇంటికే బయలు దేరేవారు. కానీ ఈనాడు ఆ పరిస్థితి ఉందా అని ప్రశ్నిస్తున్నాను. దేని వల్ల మన జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఎవరి వల్ల మన పిల్లలు మంచి చదువులు, ఉన్నత చదవులు చదువుకోగలుగుతున్నారు? అన్నవి గుర్తించాలి. ప్రతి పథకం వెనుకా సామాజిక దృక్పథం ఉంది. అమ్మ ఒడి ద్వారా 15 వేలు ఇస్తున్నామంటే బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా, కుటుంబ పరిస్థితుల కారణం చదువు అర్ధంతరంగా మానేయకుండా ఉండేవిధంగా చేసిన ఏర్పాటు. ఈ పథకాన్ని ఇప్పటికే మూడేళ్ల పాటు అమలు చేశాం. ఆ రోజు మాకు ఓటేస్తే డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరువాత ఇచ్చిన మాట తప్పారు.

# ప్లాస్టిక్ నిషేదిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం

## - సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి గురుగుబెల్లి రాజేశ్వరరావు



శ్రీకాకుళం(విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ కాలుష్యం అనేది భూమి యొక్క వాతావరణంలో అత్యంత ప్రమాదంగా మారింది. ప్లాస్టిక్ వస్తువులు మరియు కణాలు ( ప్లాస్టిక్ సీసాలు, సంచులు ) పేరుకుపోవడం, ఇది మానవులు మరియు వన్యప్రాణులు వాటి నివాసాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.కాలుష్య కారకాలుగా పనిచేసే ప్లాస్టిక్‌ల సంచులు,కవర్లు నిషేధం మానవ మనుగడకు భవిష్యత్తు తరాల మానవాలకి, జీవరాసులకు ఎంతైనా అవసరం, ప్లాస్టిక్‌లు చవకైనవి మరియు మన్నికైనవి, వాటిని వివిధ ఉపయోగాలకు చాలా అనుకూలమైనవిగా ఉండడంవలన తయారీదారులు ఇతర పదార్థాల కంటే ప్లాస్టిక్‌ను ఉపయోగించడాన్ని ఎంచుకుంటూ ఈ ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెంచుకున్నాం.అయినప్పటికీ, చాలా ప్లాస్టిక్‌ల రసాయన నిర్మాణం వాటిని సహజ క్షీణత ప్రక్రియలను కలిగి ఉంటుంది.ప్లాస్టిక్ కాలుష్యం సముద్రాలు, బీచ్‌లు, నదులు మరియు భూమిని ప్రభావితం చేస్తుంది. ఆలివ్ రిడ్లీ సముద్ర తాబేలు మాల్దీవుల్లో దెయ్యం వలలో చిక్కుకుంది

ఈజిప్టులోని సఫాగా సమీపంలోని షర్మ్ ఎల్-నాగా బీచ్ ప్లాస్టిక్ కాలుష్యం థిలాఫుషిలోని ప్రభుత్వ అధీకృత "చెత్త ద్వీపం"లో ప్లాస్టిక్ వ్యర్థాల కుప్పలు

కామెరూన్‌లోని డౌలాలో వూరి నది యొక్క ఉపనది పూర్తిగా ప్లాస్టిక్‌తో నిండిపోయింది.ప్లాస్టిక్ కాలుష్యం భూమి, జలమార్గాలు మరియు మహాసముద్రాలను ప్రభావితం చేస్తుంది. ప్రతి సంవత్సరం 1.1 నుండి 8.8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు తీరప్రాంత వర్గాల నుండి సముద్రంలోకి ప్రవేశిస్తాయని అంచనా. 2013 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా సముద్రంలో 86 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ సముద్ర శిధిలాల నిల్వ ఉందని అంచనా వేయబడింది, 1950 నుండి 2013 వరకు ఉత్పత్తి చేయబడిన గ్లోబల్ ప్లాస్టిక్‌లలో 1.4% సముద్రంలోకి ప్రవేశించింది. అక్కడ పోగుపడింది. పరిశోధకులు 2050 నాటికి సముద్రాలలో బరువు ప్రకారం చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్‌లతో నిండబోతున్నాయి.జీవులు, ముఖ్యంగా సముద్ర జంతువులు, ప్లాస్టిక్ వస్తువులలో చిక్కుకోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకోవడంలో సమస్యలు లేదా వాటి శరీరధర్మానికిఅంతరాయాన్ని కలిగించే ప్లాస్టిక్‌లలోని రసాయనాలను బహిర్గతం చేయడం వంటి యాంత్రిక సామర్థ్యం ద్వారా హాని చేయవచ్చు . క్షీణించిన ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రత్యక్ష వినియోగం (అంటే పంపు నీటిలో), పరోక్ష వినియోగం (జంతువులను తినడం)హార్మోన్లయంత్రాంగాల అంతరాయం ద్వారా నేరుగా మానవులను ప్రభావితం చేస్తుంది.ఇవి 2019 నాటికి, ప్రతి సంవత్సరం 368 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. చైనా ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్న ఆసియాలో 51%.గా ఉంది. 1950ల నుండి 2018 వరకు, ప్రపంచవ్యాప్తంగా 6.3 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి చేయబడిందని అంచనా వేయబడింది. ఇందులో 9% రీసైకిల్ చేయబడిందని మరియు మరో 12%కాల్చివేయబడిందనిఅంచనా. ఈ పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంలోకి ప్రవేశిస్తాయి.అలాగే పర్యావరణ వ్యవస్థ అంతటా సమస్యలను కలిగిస్తాయి. ఉదాహరణకు, 90% సముద్ర పక్షుల శరీరాలు ప్లాస్టిక్ చెత్తను కలిగి ఉన్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను శుభ్రం చేయడం మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్‌నుప్రోత్సహించడం ద్వారా ఫ్రీ రేంజ్ ప్లాస్టిక్ కాలుష్యం తగ్గించడానికి అవసరమైన ప్రయత్నాలు జరిగాయి .2020 నాటికి, ఉత్పత్తి చేయబడిన ప్లాస్టిక్ యొక్క ప్రపంచ ద్రవ్యరాశి అన్ని భూమి మరియు సముద్ర జంతువులుబయోమాస్‌ను మించిపోయింది.అభివృద్ధి చెందిన దేశాల నుండి అభివృద్ధిజరుగుతున్న దేశాలకు ప్లాస్టిక్ వ్యర్థాలను రవాణా చేయడాన్ని నిరోధించడానికి ఎక్కువగా ఉద్దేశించబడింది . దాదాపు అన్ని దేశాలు ఈ ఒప్పందంలో చేరాయి. 2 వ తేదీన మార్చి నెల 2022న నైరోబీలో, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసే లక్ష్యంతో 175 దేశాలు 2024 సంవత్సరం చివరి నాటికి చట్టబద్ధమైన ఒప్పందాన్ని రూపొందించుకుంటామని ప్రతిజ్ఞ చేశాయి. మానవాలికి ఇది ఒక శుభపరిణామమే అయినా ప్రజలకు ఈ ప్లాస్టిక్ మహమ్మారి కోసం అవగాహన కల్పించడంలో ప్రభుత్వాల వైఫల్యం పూర్తిగా కన్పిస్తుంది. ఇంత ప్రమాద పరిస్థితులకు కారణం అయిన ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు, ప్రభుత్వాలు ఉమ్మడి బాధ్యత తీసుకుని వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాక దేశంలో ఏదైనా క్రొత్త పరికరం వినియోగంలోకి తెచ్చేముందు ఆ వస్తువులపై పూర్తి పరిశోధనలు చేసి ప్రజలకు ఎంతవరకు ఉపయోగం, అన్న విషయాలు తేల్చి వాటిపై అనుమతులు మంజూరు చేస్తే ఈ పరిస్థితి రాకుండా ఉంటుంది అని ప్రజలు అనుకోవడం కొసమెరుపు. ఈ ప్లాస్టిక్ ఉపయోగాన్ని అప్పుడు ప్రోత్సహించడంమెందుకు ఇప్పుడు బాధ పడడమెందుకు.ఏది ఏమైనా పై అంచనాల ప్రకారం దీని వలన అంత నష్టం ఉంది . అందువల్ల ప్రజలందరు తెలుసుకొని "ప్లాస్టిక్ ను నిషేధిద్దాం వాతావరణం కాపాడదాం" . అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి గురుగుబెల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.

# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం



గాజువాక (విజయభాను న్యూస్): అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 67వ వార్డులో పైపులైన్ ఏర్పాటుకు శంకుస్థాపన , అనంతరం బోర్ వెల్ ను ప్రారంభించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రూ 29 లక్షలతో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా పైపులైన్లు వేసి వాటిద్వారా మంచినీరు అందిస్తామని చెప్పారు.

అలాగే వాటర్ సప్లై పైప్ లైన్ల ద్వారా అందనప్పుడు బోర్ వెల్స్ అవసరం ఉన్నందున వార్డులో 6 బోర్ వెల్స్ కూడ ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా గాజువాక ఇంచార్జ్ దేవన్ రెడ్డి , డి సి ఎం ఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి వైకాపా నాయకులు పల్లా పెంటారావు, అచ్చం నాయుడు, సూర్ర నారాయణ , లక్ష్మి, సత్తిరాజు, నాయుడు, జగదీస్ , సింహచలం, నాయుడు, వాటర్ సప్లై ఏ ఇ లు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## మైనింగ్ మాఫియా ను తరిమి కొట్టాలి : అనంతగిరి జెడ్పీ టీసి దీసరి గంగరాజు



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి మండలం గిరిజన సంఘం ఆద్వర్యంలో గిరిజన సంఘం కార్యలయంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.గిరిజన సంఘం కార్యదర్శి జన్ని. సుబ్బారావు అధ్యక్షతన సామన్య గిరిజన పెద్ద జన్ని.నర్సులు తో జెండా ఎగురవేసి ఆవీష్కరించడం జరిగిందిఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లా డుతూ ఆదివాసీలు ప్రపంచం అంతటా ఆదివాసీల హక్కుల కోసం కోరికల దినంగా జరుపుకొంటూ గిరిజన హక్కుల,చట్టాల రక్షణకై పట్టిష్టంగా అమలుకోసం పోరాటం చేయలి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పట్లా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను మానుకోవాలని జి.ఓ.నెంబర్-3 నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఇచ్చే జి.ఓ.ను చట్టబద్ధత కల్పించాలని,1/70 చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టాలను తుంగలో తొక్కి మైనింగ్ మాఫియా రాజ్యామేలుతున్నరని,గిరిజన సంపదను నిలువునా దోపిడి చేస్తున్నారు పీసా చట్టాలను పట్టిష్టంగా అధికారులు అమలు చేయలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జన్ని. సుబ్బారావు, సిపిఎం పార్టీ కార్యదర్శి సోమెల. నాగులు,న్యాయవాది (లాయర్)సోమెల. రాంబాబు గారు, నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బంగారిబాబు, ప్రసాద్, కృష్ణ, రాంబాబు, జనసేన అధ్యక్షుడు చిట్టం.మురళి, పిల్డ్ అసిస్టెంట్ సీతారాం, భీమన్న, గిరిజనులు పాల్గొన్నారు.



# బంకుల్లో కల్తీ పెట్రోల్ సగం నీళ్లే

## హెచ్ పి ఏజెన్సీ పాడేరు పెట్రోల్ బంకు యజమాన్యం వాహనదారుల నిండా ముంచుతున్నారు






అల్లూరి జిల్లా పాడేరు స్థానిక పాడేరు(విజయభాను న్యూస్) : సుండ్రుపుట్టు గల ఉన్న హెచ్ పి ఏజెన్సీ పెట్రోల్ బంకులో ఈ ఘటన జరిగింది.

ఈ బంకులో పెట్రోల్ పోయించుకున్న వాహనదారులు కొద్ది దూరం వెళ్ళగానే వారి వాహనాలు మొరయించాయి బైకులో పెట్రోల్ ఉన్న స్టార్ట్ కావడం లేదు దీంతో వాహనాలు దోచుకుంటూ తిరిగి బంకు దగ్గరికి వచ్చారు అసలేం జరిగిందా అని ఆరా తీస్తే వారికి దిమ్మ తిరిగిపోయింది బంకులో పెట్రోల్ బదులు నీళ్లు వస్తున్నాయని అవే తమ బండిలో పోయించుకున్నామని తెలిసి లబోదిబోమన్నారు.

బంకు యజమానిపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు వాహనదారులంతా పెట్రోల్ బంకు యజమాని పై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు వాహనదారులంతా పెట్రోల్ బంకు యాజమాన్యాన్ని నిలదీయగా ట్యాంకులో వర్షం నీరు చేరడంతో అలా జరిగిందని సమాధానం ఇచ్చాడు పెట్రోల్ బంకులు పెట్రోల్ బదులు బకెట్ల కొద్ది స్వచ్ఛమైన నీరు వస్తోంది ఇది కళ్ళారా చూసిన వాహనదారులు కంగుతిన్నారు.

పెట్రోల్ పొయ్యమని డబ్బులిస్తే నీళ్లు పోయడం ఏంటని సీరియస్ అయ్యారు పెట్రోల్ బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు...

# విద్యార్థులకు ఉచితంగా స్మార్ట్ ట్యూషన్ సెంటర్లు

సుంకరపాలెం (విజయభాను న్యూస్) : పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎన్ఆర్ఐ మోపూరి జగన్నాధ రావు అండగా నిలుస్తున్నారు. ప్రబోధ్ స్వచ్ఛంద సేవా సంస్థ ట్రస్టు ఏర్పాటు చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు చేయూతను అందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన మోపురి జగన్నాథరావు పేద విద్యార్థులకు సహాయం చేయాలనే సంకల్పంతో గత మూడేళ్ల క్రితం ట్రస్టును స్థాపించి యానాం , తాళ్ళరేవు మండలం పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉచితంగా స్మార్ట్ ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు చేయూతను అందిస్తున్నారు. అలాగే పలు విద్యాలయాలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు. దీంట్లో భాగంగా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం లోని ప్రభుత్వ పాఠశాలకు ఒక ప్రింటర్ ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన కొండ బాబు చేతుల మీదగా అందజేశారు.

అనంతరం పిల్లలకు ప్రోత్సాహక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే తను స్థాపించిన ట్యూషన్ సెంటర్లకు రెండు ల్యాప్ టాప్ లు, ప్రొజెక్టర్, ట్యాబ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పలివెల రాము, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## రాధికరాణి దంపతులును అశీర్వదించిన సర్పంచ్ మోటూరు

పరవాడ (విజయభాను న్యూస్) : నూతనం గా వివాహం చేసుకున్న రావాడ గ్రామ సచివాలయం లో మహిళా పోలీస్ గా పని చేస్తున్న రాధిక రాణిని రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ మరియు గ్రామ సచివాలయం సిబ్బంది వారి యొక్క ఇంటి వద్ద కలిసి రాధిక రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్‌సియుఎఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ

## పలు ప్రజా సంఘాల ప్రతినిధులు గాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఐఎస్‌సియుఎఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ పలు ప్రజా సంఘాల ప్రతినిధులు గాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచ వినాశనానికి కారణ మైన అణ్వాయుధాలను ప్రపంచ దేశాలు అన్ని నిషేధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.1945లో హీరోషిమా, నాగసాకి ప్రాంతాలపై జరిగిన దాడుల ప్రభావం ప్రపంచం మర్చిపోలేని సంఘటన అని వాపోయారు. నాగసాకి పై ఆగస్టు 9వ తేదీన జరిగిన ప్రభావాన్ని గుర్తుంచు కొంటూ ప్రపంచ శాంతిని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఐఎస్‌సియుఎఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య బాల మోహన్ దాస్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ మంజులత, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అణ్వాయుధాల తయారీకి ప్రోత్సహిస్తున్న అన్ని దేశాలను ప్రపంచ శాంతి వైపు తీసుకువెళ్లే రీతిలో జాగ్రత్ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మూడో ప్రపంచ యుద్ధం జరిగితే మానవాళి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐఎస్‌సియుఎఫ్ ప్రతినిధులు సుకుమారన్, ప్రభాకర్ రాంప్రభు సురేష్ తదితరులు నేతృత్వం వహించి పలు నినాదాలు ఇచ్చారు.

ప్రపంచ దేశాల్లో ఎక్కువ మొత్తం అణ్వాయుధాల కేటాయించడం ప్రపంచ వినాశనానికి దారి తీయడమే నని వాపోయారు. భారతదేశం కూడా మొత్తం బడ్జెట్ లో 21 శాతాన్ని డిఫెన్స్ కేటాయించడం వల్ల ఇతర రంగాల్లో వెనుకంజలో ఉంటున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని అణ్వాయుధాలను భారతదేశం సహా అన్ని దేశాలు నిషేధించే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు



కనకాల పేట (విజయభాను న్యూస్) : ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి స్వాతంత్ర ఫలాలను అందించారని, అటువంటి మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని యానాం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోన కొండ బాబు పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కనకాలపేటలో శ్రీ కామిశెట్టి శ్రీ పరశురాం వర ప్రసాదరావు నాయుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీ కోన వెంకట్రాజు ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమానికి స్థానిక నాయకులు కవల గణపతి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం కొండబాబు స్వాతంత్ర సమరయోధుల సేవల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 75 సంఖ్యగా ఏర్పడి భారత మాతకు జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయినులు కె.ఎన్.లక్ష్మి, ఎస్.ఎ.పి. లక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వంగలి రైతులు, కమ్యూనిస్టులపై

## మాజీ ఎమ్మెల్యే బండారు వాక్యలు హాస్యస్పదం : - సీపీఎం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఉమ్మడి విశాఖ జిల్లా సబ్బవరం మండలం వంగలిలో నిర్మించ తలపెట్టిన పెట్రోలియం యూనివర్సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలిచిన కమ్యూనిస్టులపై పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణగారు శుక్రవారం విలేఖరులు సమావేశంలో కమ్యూనిస్టులు రైతులను మభ్యపెట్టడం వలనే ప్రాజెక్టు ఆలస్యం అయ్యిందని చేసిన వాక్యలను సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. పెట్రోలియం యూనివర్సిటీని ఏనాడు కమ్యూనిస్టులు వ్యతిరేకించలేదు. యూనివర్సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు, ఆ భూములపై ఆధారపడిన కూలీలకు, వృత్తిదారులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం, వారికి న్యాయంగా రావాల్సిన హక్కులు కోసం కమ్యూనిస్టులు పోరాడారు. ఎమ్మెల్యే గారికి ఏ ప్రాజెక్టులో అయినా భూములు కోల్పోతే ఆ భూములపై ఆధారపడిన రైతులు, కూలీలకు అందాల్సిన పరిహారాలు, హక్కులు గురించి తెలియకపోతే కేంద్రం ప్రభుత్వం చేసిన 2013 భూసేకరణ చట్టాన్ని ఒకసారి చదవాలని తెలియజేస్తున్నాం. విభజన చట్టంలో ఉమ్మడి విశాఖలోనే పెట్రోలియం యూనివర్సిటీ, ఐఐఎంలు వంటి కేంద్ర విద్యాసంస్థలు నెలకొల్పాలని పొందుపర్చారు. దానిని మర్చిపోయి పెట్రోలియం యూనివర్సిటీ ఎక్కడికో తరలిపోతుందని బండారు అజ్ఞానంతో మాట్లాడడం సహేతకం కాదు. గతంలో ఆ ప్రాంత ఎమ్మెల్యేగా మరియు తమ ప్రభుత్వం అధికారంలో వుండి కూడా రైతులకు న్యాయం చేయకుండా కాలయాపన చేసింది ఎవరో గుర్తించుకోవాలి. మీ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించలేని పక్షంలో రైతులు గౌరవ హైకోర్టును ఆశ్రయించిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నిస్తున్నాం. రైతులు తమ గోడును గౌరవ హైకోర్టుకు వెళ్ళబుచ్చగా చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను మీ ప్రభుత్వమే నాడు సకాలంలో అమలు చేసి వుంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారం అయ్యేది. వంగలి రైతులకు అన్యాయం చేసి నేడు సిపిఎం నాయకులు రైతులను మభ్యపెట్టడం వలనే ఇనేళ్ళు ప్రాజెక్టు ఆలస్యం అయ్యిందనడం హాస్యస్పదంగా వుంది. ఇప్పటికే మీరు, మీ సుపుత్రుడు నియోజకవర్గంలో చేసిన భూ బాగోతాలు, అరాచకాలు గురించి ప్రజలు కథలుకథలు చెప్పుకుంటున్నారు. మీరు చేసిన భూ బాగోతాలు గురించి మర్చిపోవద్దని తెలియజేస్తున్నాం. మీరు చేసిన తప్పులను కమ్యూనిస్టులపై నెట్టాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం హెచ్చరిస్తోంది.

# యుజెఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ



గాజువాక (విజయభాను న్యూస్): ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యూజెఎఫ్) హ్యాండ్ బుక్ ను మంగళవారం విశాఖపట్నం జిల్లా సమాచార,పౌర సంబంధాల అధికారి కార్యాలయం లో ఉప సంచాలకులు వి.మణిరాం ఆవిష్కరించారు. మంగళవారం ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలోనూ ఈ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ జరిగింది. విశాఖ లో జరిగిన ఈ కార్యక్రమం లో యూజెఎఫ్ విశాఖపట్నం అధ్యక్షులు కె. రాము, సెట్వీస్ సీఈఓ పి. నాగేశ్వరరావు,జర్నలిస్ట్ లు డి. హరనాథ్, ఎస్. వి. బి. కుమార్, డి. శివకుమార్ రెడ్డి, కె. ప్రకాష్, జుబేద్, అశోక్ లు పాల్గొన్నారు.

## గుండెలు బాదుకుంటూ షహాదత్

ముమ్మిడివరం: మొహర్రం నెల సంతాప దినాల్లో భాగంగా ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులు కర్బలా మైదానంలో వీరమరణం చెందిన సందర్భాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం లో మసీదు వీధి వద్ద ఉన్న బీబీ జైనబ్ పంజా వద్ద భక్తిశ్రద్ధలతో తమ ఆరాధ్య దైవమైన ఇమామ్ హుస్సేన్ కు గుండెలు బాదుకుంటూ మాత మ్ నిర్వహించి నివాళులర్పించారు. యూపీ నుండి విచ్చేసిన మౌలానా జఫర్ అబ్బాస్ కర్బల చరిత్రను షియా ముస్లింలు ఎన్నటికీ మరువలేరని పేర్కొన్నారు. హుసేన్ పరివారంపైశత్రు సైన్యం జరిపిన దాడి ఘోరమైన దన్నరు. మంగళవారం షహాదత్ పురస్కరించుకొని ప్రత్యేక నమాజులను నిర్వహించి రక్తాలు చిందేలా హు సైన్, హుస్సేన్ ...అంటూ గుండెలు బాదుకుంటూ జోరున కురుస్తున్న వర్షం లోను మాతం చేస్తూ పురవీధుల్లో పీర్లను ఊరేగించారు అనంతరం భక్తులకు భోజన ఏర్పాట్లు నిర్వహించారు.

# విజయభాను సంపాదకీయం

## కేంద్రీకరణ దిశ

మాంద్యం, కోవిడ్ సవాళ్లనెదుర్కొంటున్న రాష్ట్రాలను ఆదుకునే విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నిర్వహించిన నీతి ఆయోగ్ భేటీ ఎలాంటి హామీ ఇవ్వలేదు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం వంటి ఆర్భాటపు మాటలు తప్ప ఫెడరలిజం స్ఫూర్తి కేంద్ర బిజెపిలో ఎంత మాత్రం కనిపించలేదు. పైపెచ్చు జిఎస్‌టి వసూళ్ల పెరుగుదల సరిపోవడం లేదు ఇంకా పెంచాలన్న నిర్దేశమే సమావేశ ప్రధానాంశమైంది. దేశ స్వావలంబన సాధన దిశగా ఏర్పడిన కేంద్ర ప్రణాళికా సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్' రావడం కేవలం పేరు మార్పు మాత్రమే కాదు. స్వావలంబన, పేదరిక నిర్మూలన, ప్రాంతీయ అసమానతల తగ్గింపు వంటి లక్ష్యాల స్థానంలో విదేశీ, స్వదేశీ కార్పొరేట్ల సేవే ఏకైక లక్ష్యంగా నీతి ఆయోగ్ పని చేస్తోంది. నీతి ఆయోగ్ పాలక మండలిని మోడీ 'టీం ఇండియా'గా అభివర్ణిస్తారు. సదరు టీం సభ్యుల విశ్వాసాన్ని కేంద్రం, నీతి ఆయోగ్ క్రమంగా కోల్పోతున్నదనడానికి 7వ గవర్నింగ్ భేటీకి ముఖ్యమంత్రుల గైర్హాజరే సూచిక. తెలంగాణ సిఎం కెసిఆర్ సమావేశాన్ని బహిష్కరించగా, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ అవిశ్వాసంతో, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అసహనంతో హాజరు కాలేదు. గైర్హాజరైన ఐదుగురు సిఎంలలో ఎన్‌డిఎ లోని బీహార్ సిఎం నితీష్ కుమార్ కూడా ఉన్నారు. కూటమిలోని ముఖ్యమంత్రి మీటింగ్‌కు డుమ్మా కొట్టడం అసంతృప్తికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు.

భేటీలో పాల్గొన్న బిజెపి యేతర ముఖ్యమంత్రుల్లో అత్యధికులు కేంద్ర సహాయం కోసం విన్నపాలు చేశారు. సమస్యలను వివరించారు. లోపాలను ఎత్తి చూపారు. బిజెపి పాలనలో సమాఖ్య స్ఫూర్తికి తగులుతున్న దెబ్బలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఒక్కరే నిలదీశారు. నిత్యావసరాలు, ముఖ్యంగా ఆహార వస్తువులపై జిఎస్‌టి రేట్లను సమీక్షించి ప్రజలపై భారం పడకుండా చూడాలన్నారు. మరో ఐదేళ్లపాటు రాష్ట్రాలకు జిఎస్‌టి పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉమ్మడి జాబితాలోని అంశాలపై ఏకపక్షంగా కేంద్రం చట్టాలు చేయొద్దని, అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు. మన రాష్ట్ర సిఎం జగన్, విభజనతో పూర్తి వ్యవసాయ రాష్ట్రమైనందున ఆ రంగం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. లక్ష్య సాధనకై వికేంద్రీకరణ చేపట్టామని చెప్పుకొచ్చారు. సాగు రంగానికి కేంద్రం సహాయ పడాలని అభ్యర్థించారు. ప్రణాళికా సంఘం, జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డిసి) వంటివి గతంలో రాష్ట్రాల గొంతు విప్పడానికి ఉన్న వేదికలు. అవి రద్దయ్యాక ఉన్న ఏకైక వేదిక నీతి ఆయోగ్ మండలి. దానిలోనూ ఎ.పి. సిఎం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై మాటమాత్రమైనా ప్రస్తావించకపోవడం రాష్ట్ర ప్రయోజనాలకు నష్టదాయకం. అయినా అడగలేదంటే భయమా? లేక కార్పొరేట్ విధానాల మీద భక్తా? ఏది కారణం? ఏదైనప్పటికీ నష్టపోతున్నది మాత్రం రాష్ట్రమే.

దేశంలో ఎన్నడూ లేనంతగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కొన్ని ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం జూన్ చివరికి 10 శాతానికి చేరిందని కేంద్ర గణాంకాల విభాగమే వెల్లడించింది. ధరలు పెరగడానికి డీజిల్, పెట్రోలు ఛార్జీలే కారణం. ధరల అదుపు నీతి ఆయోగ్ ఎజెండాలో లేనే లేదు. ధరల పెరుగుదలకు ఆజ్యం పోసేలా జిఎస్‌టి వసూళు పెంచాలని ప్రధాని రాష్ట్రాలకు హుకుం జారీ చేయడం ప్రజలను ఆహారానికి దూరం చేయడానికే. దేశంలో నిరుద్యోగం రికార్డులు బద్దలు కొడుతున్న వేళ ఉద్యోగ, ఉపాధి కల్పనను నీతి ఆయోగ్ విస్మరించడం దుర్మార్గం. నయా-ఉదార వాద విధానాలకు ఉపకరించే ట్రేడ్, టూరిజం, టెక్నాలజీ... మూడు 'టి'లను రాష్ట్రాలు ప్రోత్సహించాలని చెప్పారు ప్రధాని. ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు పాతికేళ్లకు ఫలితాలిస్తాయంటున్నారు. గతంలో రైతుల ఆదాయాలను ఐదేళ్లలో రెట్టింపు చేస్తామన్నారు. గడువు ముగుస్తున్నా ఆ లక్ష్యం సుదూర స్వప్నంగా మిగలడంపై ప్రధాని ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? విద్య కాషాయీకరణ-కార్పొరేటీకరణకు ఉద్దేశించిన నూతన విద్యా విధానంపై రోడ్ మ్యాప్ వేసుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని ఉద్బోధ హిందుత్వ-కార్పొరేట్ విధాన లక్ష్యంలో భాగం. రాష్ట్రాల అధికారాలను కబ్జా చేస్తూ, ఆర్థిక వనరుల కేంద్రీకరణకు పాల్పడుతూ సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న కేంద్ర బిజెపిని రాష్ట్రాలు నిలదీయాలి. అప్పుడే రాష్ట్రాలకు మనుగడ.

# 'నా మదిలో నువ్వు ఉండగా' సినిమా ప్రారంభోత్సవం

**- ప్రత్యేక పూజలు నిర్వహించి, క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించిన పేడాడ రమణికుమారి**



సాగర్ నగర్(విజయభాను న్యూస్): విశాఖపట్నం రామానాయుడు స్టూడియోస్ లో లోకేష్ గడ్డవలస దర్శకుడిగా 'నా మదిలో నువ్వు ఉండగా' సినిమా ప్రారంభోత్సవం జరిగింది. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ముఖ్యఅతిథి గా పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పొట్టి మూర్తి, నిర్మాత జెడి ప్రసాద్, కో-ప్రొడ్యుసర్ సత్యవతి, వాస్తవం ఎడిటర్ హరి, డివో పి సురేష్,భరత్, మాటలు రచయిత హేమ సుందర్ రావు, అసోసియేట్ డైరెక్టర్ ఠాగూర్, ధను ఉప్పాడ, విజయ్,హరి ప్రసాద్, ఈశ్వర్ రావు,సురేష్,అసిస్టెంట్ డైరెక్టర్ యోగేందర్, శ్రీధర్ రమణ,సంగీతం పద్మనాభ భరద్వాజ్,ఎడిటర్ బాబి,మాస్టర్ వాసు చిత్ర యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రవేశాలకు అనూహ్య స్పందన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా, మేనేజ్‌మెంట్, హ్యుమానిటీస్, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో 2022-23 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు అనూహ్య స్పందన లభిస్తోంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు సోమవారం ప్రారంభమైన అవగాహన కార్యక్రమం విద్యార్థుల స్పందనతో మంగళవారం కొనసాగింది. నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్‌ల పరిశీలన, వసతి గృహాలలో ప్రవేశాలు మరియు అవగాహన తరగతులను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో విశ్వవిద్యాలయంలో సందడి నెలకొంది. విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్‌లతో పాటు బస్‌పాస్ సౌకర్యం తదితర సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివాజి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతం లో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నామని, కెరీర్ గైడెన్స్ విభాగాన్ని బలోపేతం చేసామని తెలిపారు. గీతం నుంచి ఏటా 3000 వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విభాగాలతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అభ్యసించేలా "కురసెర" సంస్థతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు నాయకత్వ లక్షణాలు, వ్యకిత్వవికాసం, నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన తరగతులను నిర్వహించనున్నారు.

# కవి సమయం

## జీవితం - ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : శ్రావణ; తిథి :త్రయోదశి ప.12.18; పూర్వాషాఢ ఉ.8.33; సా.వ.4.02ల 5.31.

**బుధవారం 10-08-2022**

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది.h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్మలను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు.k **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

# కొబ్బరితో కోటి లాభాలు

## సంకీర్తన



మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబె%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కొనే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతోంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

# కాకతీయ లోవ సమస్యలపై వినతి



గాజువాక (విజయభాను న్యూస్): జీవీఎంసీ 65 వ వార్డు కాకతీయ లోవ ప్రాంత వాసులు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుకి మంగళవారం వినతిపత్రం అందజేశారు.లోవలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని,మంచినీటి కుళాయిలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై స్పందిస్తూ కోలనీ సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని త్వరలోనే అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి అంచనాలు రూపొందించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గణేష్, లోకనాధం, మంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలకు జెండాలన పంపిణీ చేసిన జోనల్ కమీషనర్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆజాదీకి అమృత్ మహెూత్సవాల్లో భాగంగా ఆగస్ట్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు హర్ ఘర్ కా తిరంగ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జెండా ఎగురవేయాలనే ఉద్దేశ్యంతో 12000 జెండాలను సచివాలయాలకు జోనల్ కమీషనర్ ఎస్.వెంకట రమణ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన సచివాలయం సెక్రటరీ కి అందజేశారు.

# దేవరాపల్లి ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈఈ గా కె.చంద్రశేఖరరావు



దేవరాపల్లి,(విజయభాను న్యూస్) : దేవరాపల్లి మండల ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ గా కె.చంద్రశేఖరరావు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏఈఈ ఎన్. నీలిమ అనకాపల్లి బదిలీ అయ్యారు. పాడేరులో పనిచేసిన చంద్రశేఖర రావు దేవరాపల్లి మండలం బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన తారువ క్యాంప్ కార్యాలయంలో....

ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఆల్లు సూర్యనారాయణ ఉన్నారు.

# చారిత్రక నిర్మాణాలు శిధిలావస్థకు చేరిన పర్యాటకశాఖ ఎందుకు మౌనంగా ఉంటుంది

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : విజయభాను న్యూస్ చారిత్రక నిర్మాణాలు, భీమిలి చరిత్ర ఆనవాలు శిథిలావస్థకు చేరినా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఎందుకు మౌనం వహిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. భీమిలిలో ఉన్న డచ్ సెమెట్రీ , ఫ్లాగ్ స్టాఫ్ సెమిట్రీని నూకరాజు సందర్శించారు. భీమునిపట్నంలో ఆంగ్లేయులు నిర్మించిన గంటస్థంభం, లైట్ హౌస్, గాలిమేడలు, నూటొక్క ద్వారాల భవనం, ఫ్లాగ్ స్టాఫ్ సెమిట్రీ, డచ్ సెమిట్రీ, సెయింట్ పీటర్స్ చర్చ్ లు ఇప్పటికే స్థానిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్న గాలిమేడలు లాంటి భవనాలు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీచ్ లో ఉన్న డచ్ సెమిట్రీ పర్యవేక్షణ లోపం కారణంగా లోపల భాగం, గేటు ముందు భాగం పూర్తిగా శిధిలావస్థకు చేరాయని చెప్పారు. పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన కొంతమంది మల విసర్జనకు వాడటం, టాయిలెట్స్ గా వాడటం, లోపల భాగం అపరిశుభ్ర వాతావరణం ఉండటం జరుగుతుందని అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రత్యేకశ్రద్ధ చూపించి తగినవిధంగా చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు కోరారు.



**యానాం సుబ్రహ్మణ్య భారతి వీధిలో గల హజరత్ మౌలాలి పీర్ల పంజా వద్ద మోహరం ఉత్సవాల్లో భాగంగా సహదత్ పురస్కరించుకుని గుమ్మటం పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. పీర్లను యానాం పట్టణ పరిధిలోని పలు వీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పొర్లు దండాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పీర్లను దర్శించారు.**

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం చెయ్యేరులో కోనసీమ ఆక్వా రైతు సంఘం గౌరవ అద్యక్షులు త్సవటపల్లి నాగభూషణం అద్వర్యంలో ప్రముఖ వ్యాపారి వాండ్రపు శ్రీనివాసరావు ఇంటివద్ద నిర్వహించిన కాపు సంక్షేమ సేన సమావేశం జరిగింది. బడుగు, బలహీన వర్గాలను కలుపుకుని కాపులు రాజ్యాధికారం దిశగా ముందడుగు వేయాలని కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చేగొండి సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కాపు కులస్తులు ఐక్యతతో ఉండి, బడుగు బలహీన వర్గాల వారిని కలుపుకుని ఆయా నియోజక వర్గాలలో ఓట్ల శాతం పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. అంతిమంగా వచ్చే ఎన్నికల్లో వైకాపాను సాగనంపడమే లక్ష్యంగా పని చేసి, జనసేన పార్టీకి సహకరించే విధంగా కృషి చేయాలన్నారు.

# పాడేరు లో విజయవంతమైన బీజేపీ

## - యువ సంఘర్షణ యాత్ర
## - 200 బైక్ ల తో భారీ ర్యాలీ



అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.వైసీపీ నిరంకుశ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో అరకు ,పాడేరు నియోజకవర్గంలో మంగళవారం హుకుంపేట మండలం మఠం నుండి గుత్తులపుట్ పై నుండి యువ సంఘర్షణ యాత్ర చింతలవీధి, మీదుగా పాడేరు పట్టణంలో భారీ సంఖ్యలో యువమోర్చా కార్యకర్తలు బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి యువ సంఘర్షణ యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ ముఖ్య అతిథిగా ర్యాలీ లో పాల్గొన్నారు, వైసీపీ పోవాలి ,బీజేపీ రావాలి, నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి, జే పీ నడ్డా నాయకత్వం వర్ధిల్లాలి, సోము వీర్రాజు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ సాగింది ఈ సందర్భంగా పాడేరు అంబెడ్కర్ సెంటర్ లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను అంబెడ్కర్ సెంటర్ లో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

అర్పించారు, అనంతరం డా, బి అర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వంశీ యాదవ్ వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంనకుశ పాలన సాగుతోందని ,వైసీపీ కి ఒక్క చాన్సు ఇస్తే ఆదివాసీల గ్రామ పంచాయతీ లో నిధులు కూడా మల్లిస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకుండా ఉందన్నారు,గిరిజన యువత కు స్పెషల్ డి ఎస్సీ కూడా ప్రకటించలేదన్నారు, జాబ్ మేళా అనే సాకుతో యువత మొసం చేస్తున్నారని, పాఠశాలలు వీలనం చేస్తూ గిరిజన ప్రాంతాల్లో విద్యకు కూడ దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పధకాలను స్టిక్కర్ అంటించి రాష్ట్ర ప్రభుత్వ పధకలుగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అరాచకం బీజేపీ యువ మోర్చా తీవ్రంగా వ్యతిరే కిస్తుందని రాబోయే ఎన్నికల్లో యువత బీజేపీ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ విధానాలు ను ముఖ్యంగా రాష్ట్రంలో 2 లక్షల యువత కు ఉద్యోగ నియమాలను భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులు ను పక్కదారి మళ్లించడం గిరిజనులకు స్పెషల్ డి ఎస్సి ఇవ్వలేదని రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి పెనుమత్స్ పరుసరామరాజు, అరకు యువ మోర్చా అధ్యక్షుడు లకే భాస్కర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు కె వి వి సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భారతి, జిల్లా బీజేపీ కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా ప్రాధాన కార్యదర్సులు సల్లా రామకృష్ణ, డా, రాఘువేంద్రరావు,

యువ సంఘర్షణ యాత్ర, మీడియా ఇంఛార్జి రవికుమార్ పెనుమాక యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునుముల గోపాల పాత్రుడు కిరణ్ బావిశెట్టి ,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి మత్యకొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, , బీజేపి పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య భారత్ ఆనంతయ్య, మండలాల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు, యువకులు తదితరులు యాత్ర లో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం ధ్యేయం

## - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. పేదవాడి గుండె చప్పుడే పార్టీ అజెండాగా వారి కుటుంబాలకు వెన్నుదన్నుగా వారి కష్టసుఖాల్లో మేమున్నాం అంటూ ధైర్యం చెప్పే ప్రభుత్వం వైయస్సార్ పార్టీదేనని ప్రజలకు భరోసా ఇచ్చారు. మండలంలోని పెదనందిపల్లి పంచాయతీ శివారు సత్యనారాయణపురంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పంచముఖ ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు ద్వారా వారి అభిప్రాయాలు సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పెదనందిపల్లి పంచాయతీ అభివృద్ధికి గడిచిన మూడేళ్లలో 4 కోట్ల రూపాయలు తో భవనాలు నిర్మాణం, రోడ్లు అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో జరిగాయని ప్రజలు అవసరాలకు అనుగుణంగా పంచాయతీ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు కోటి రూపాయలతో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిలు కోసం తక్షణం పనులు ప్రారంభించి త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వచ్చే ప్రతి సమస్య వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మరింత మెరుగైన శ్రీ పరిపాలన సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. గ్రామంలో గడపగడపకు వెళ్లి వారికి ఇంత వరకు ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలు వివరిస్తూ వారి ఇంటిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పలకరిస్తూ వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పిటిసి కర్రీ సత్యం, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ,మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి,మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్రో టెక్ పరిశ్రమలో జరిగిన ప్రమాదం పై చర్యలు తీసుకోవాలి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం ఈ. బోనంగి పరిధిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఫెర్రో టెక్ పరిశ్రమల జరిగిన ప్రమాదంపై విచారణ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరిశ్రమ కి అనుమతులు లేకుండా ఉత్పత్తి చేయడం నేరం అన్నారు. ఈ పరిశ్రమలో ఫైర్ ఎక్విప్మెంట్ ఏమీ లేకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు నిత్యం పర్యవేక్షించకపోవడం వలన చూచి చూడనట్లు వ్యవహరించడం వలన దొంగ చాటున యాజమాన్యాలు ఉత్పత్తులు చేస్తున్నాయని దీనిపై వెంటనే విచారణ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టిడిమాండ్ చేశారు .ఈ ప్రమాదం జరగకపోతే ఈ రకమైన దొంగ చాటు వ్యవహారం కొనసాగేదని అన్నారు. ఏపీఐఐసీ పార్కులో ఉత్పత్తులు చేస్తున్న అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ఇలాంటి పరిశ్రమలను గుర్తించాలని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

# బడుగు బలహీన వర్గాలను కలుపుకుపోదాం .. రాజ్యాధికారం దిశగా పయనిద్దాం.



# ఆదివాసీలను అడివి నుండి గెంటి వేస్తూ పర్యావరణన్ని ధ్వంసం చేసే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## - ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. దుర్గా ప్రసాద్




కాకినాడ (విజయభాను న్యూస్) : ఆదివాసీలను అడివి నుండి గెంటి వేస్తూ , పర్యావరణన్ని ధ్వంసం చేసే పాలకుల విధానాలకు వ్యతి రేకంగా ఉద్యమిద్దాం- ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎం. దుర్గా ప్రసాద్...... కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక ప్రభుత్వ ఎస్.టీ బాలురు కళాశాల వసతి గృహంలో ది.09-08-2022అనగా ఈ రోజు ఉదయం 11 గంటలకు "" ఆగస్టు9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" సందర్భంగా పీ డీ ఎస్ యూ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కులకు వ్యతిరేకంగా నూతన అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించాలని కోరుతూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీ ఎస్ యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు జి. సూరి బాబు,పి. బసవయ్య తదితరులు మాట్లాడుతూ భారత రాష్టపతి పదవీ తొలిసారిగా గిరిజన మహిళను ఎన్నుకుంటూనే, కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలపై ప్రారంభించిందని. అటవీ సంరక్షణ నియమాలు-2022 పేరుతో ఆదివాసీలను అడవులు నుండి గెంటి వేసి, పర్యావరణన్ని ధ్వంసం చేస్తున్న పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని. ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు 50%శాతం మంది మలేరియా వ్యాధితో చనిపోతున్నారని. 40%శాతం మంది గిరిజనులు నిరక్షరాసులుగా ఉన్నారని. 75 ఏళ్ళ స్వతంత్ర భారత దేశంలో గిరిజనులు, గిరిజనులుగా ఉన్నారని.బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు అడవి సంపదలును కార్పోరేట్,బహుళ జాతి కంపెనీలకు తాకట్టు పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 17 ఎస్.టి సంక్షేమ పథకాలు రద్దు చేసిందని, గిరిజన విద్యార్థులు 84,85,117 జి. ఓ వల్ల అనేక వందలు ప్రాధమిక పాఠశాలలు ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.

గిరిజన హాస్టల్ విద్యార్థులుకు మెస్, కాస్మోటిక్ ఛార్జిలు ధరలు కు అనుగుణంగా పెంచాలని. నూతన అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు యువతి, యువకులు పోరాడాలని

ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ నాయకులు ఆర్. యేసుబాబు,బి.రాజుకుమార్, కె. కొటేష్, ఎస్. శ్రీరామ్, కె.యువరాజు తదితరులు పాల్గొన్నారు.

బి.సిద్ధూ ఉమ్మడి తూ!!గో జిల్లా అధ్యక్షుడు

# బ్రిటిష్ కాలం నుండే ఆదివాసులకు చట్టాలు ఉన్నాయి

## గిరిజన చట్టాలు, హక్కులు అమలు జరగాలంటే పోరాటాలే శరణ్యం

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్





అనంతగిరి (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కొండిభ పంచాయితి తోకవలస గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది ముందుగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆదివాసీ జెండా ఆకు పచ్చ జెండా ఎరవేసి జై ఆదివాసీ జై జై ఆదివాసీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాక 30 సంవత్సర ముందే ఆదివాసీ హక్కుల ప్రజా పోరాటాలు ఎన్నో జరిగాయని ఆదివాసుల ప్రజా పోరాటాల ద్వారానే నాటి బ్రిటిష్ ప్రభుత్వం 1917వలో భారత ఆదివాసీ భూ భాగ చట్టం 1917వలో చేసిందని ఆ చట్టం ఆధారంగానే నేడు గిరిజనుల కోసం అనేక చట్టాలు వస్తున్నాయని భారత రాజ్యాంగం రాయక ముందే 33వసం ల ముందే గిరిజన చట్టాలు ఉన్నాయని రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ 1950వసం నుండి అమలులో ఉందని ఎల్ టి ఆర్ 1/70 చట్టం 1970వసంలో అమలులో ఉన్నప్పటికీ గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడానికి ప్రభుత్వలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని గిరిజన హక్కులు చట్టాలు అమలు జరగాలంటే ఆదివాసీ ఐక్య ఉద్యమ ప్రజా పోరాటాలతో సాధ్యమని ఆదివాసీ జీవన స్థితగతులను చూసి నాడు ఐక్యరాజ్య సమితిలో సుమారు 147 దేశాలు తీర్మానం చేసి ఆగస్టు 9న ఆదివాసీ దినంగా ప్రకటించిందని అయిన మన ప్రభుత్వాలు ఆదివాసుల కోసం ఏ ప్రభుత్వం ఏమి చేసిందో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 275వ జీఓ తెచ్చారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఓ నెంబర్ 3 తెచ్చి గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నరాని రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ 1958వ పంచశీల సూత్రాల ప్రకారం అటెండర్ నుండి ఐఏఎస్ స్థాయి ఉద్యోగ అవకాశాలు గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్న నిబంధన ఉన్నపటికీ నేటి ప్రభుత్వలు అమలు చేయకుండా గిరిజన ప్రాంతాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలను అమ్ముకుంటున్నారని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు రావాలన్న జీఓ నెంబర్ 3 పున్నరుద్ధరణ జరగలన గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు జరగాలంటే ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమని ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ప్రజానీకానికి మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు అనంతరం సివెరి అబ్రహం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమత్రి కావాలి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి బొర్రా నాగరాజు రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సుబ్బారావు,అరకు పార్లమెంట్ కోశధికారి వంతాల నాగేశ్వరరావు మండల టీడీపీ అధ్యక్షుడు బుజ్జిబాబు,మండల జనరల్ సెక్రటరి ఆనంద్,జిల్లా కార్యవర్గ సభ్యులు జోగులు, స్థానిక పున్నమ్మా,మాజీ వైస్ చైర్మన్ అప్పారావు,రాష్ట్ర కమిటీ నాయకులు నోగెల సుందరరావు,సర్పంచులు బాకురు వెంకటరమణ రాజు,పాంగి పాండురంగ స్వామి, సత్యనారయణ ఎంపీటీసీ సాయిరాం,టీడీపీ సీనియర్ నాయకులు కొర్ర తులసీరావు, కమిడి సుబ్బారావు కొర్ర వాసుదేవరావు,కళావతి,ద్రౌపతి, నిర్మల,దన్ను, దయానిధి, చిరంజీవి, శెట్టి వినయ్ కుమార్,కిలో శ్యామ్,బాక బాబూరావు,నాగేష్ కూడ వెంకటరావు సాగర్ మురళి తదితరులు పాల్గొన్నారు అదిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



అల్లూరిశీతారామరాజుజిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని పద్మాపురం పంచాయతీ బోండంగుడ ఆదివాసీల యువత పి.లచ్చు,పేసా సెక్రటరీ కె.మహేష్ అద్వ్యర్యంలో పద్మాపురం ఉపచర్పంచ్ జె.భగత్ రాం అధ్యక్షతన మంగళవారం జారిగిన ఆదివాసీల దినోత్సవం ఆదివాసీల సాంస్కృతిక, సంప్రదాయం లతో కన్నుల పండుగగ ఘనంగ నిర్వహించరు ఈకార్యక్రమంలో వివిద ఆదివాసీల సంఘాలు,ప్రజాసంఘాలు,ప్రజాప్రతినిధులు, అధికార,ప్ర పతిపక్ష లకు చెందిన ఆదివాసీల నాయకులు పాల్గొని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెస్తున్న అటవీ,పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లుకు వ్యతిరేకంగా గిరిజనులు పోరాటం చెయ్యాలని ఈ చట్టం అయితే గిరిజనులకు ఆడివిపై హక్కులేకుండ పోతుందనిఆదివాసీల ప్రాంతాల్లో అమలులో ఉన్న గ్రామసభల అధికారం,అటవిహక్కులు చట్టం అధికారలు ప్రశ్నర్దాంగ మారుతుంది తక్షణమే కేంద్రప్రభుత్వం అటవీ, పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇటీవల రాష్ట్రప్రభుత్వం షెడ్యూల్ ఏరియాలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఒకటిన్నర చెంట్లు ఇల్లు స్థలానికి హక్కుకల్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం జారిసేసిన సర్క్యులర్ రద్దు చెయ్యాలనిడిమాండ్ చేశారు ఆదివాసీలకు ఏజెన్సీ లో వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న జీవో 3 చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు ఆదివాసీల ఆచార,సంప్రదాయలు,రక్షించాలని డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ, గిరిజన, ప్రజ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడరు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవం సందర్భంగ ఆదివాసి ప్రాంతంలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలనారు జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించాల రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవం సందర్భంగ పాడేరు లో నిర్వహిస్తున్న సందర్భంగ ముఖ్యమంత్రి కార్యాలయం జారీచేసిన గిరిజ నేతరులకు గిరిజన ప్రాంతాల్లో ఇల్లు హక్కు కల్పించాలని జారిసేసిన సర్కులర్ రద్దు చెయ్యాలనారు జీవో నంబర్ 3 చట్టబద్ధత కల్పించాలనిడిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో అరకువేలి మార్కెట్ యార్డు చైర్మన్ కె.రావురమేష్, ఆదివాసీల జె.ఏసీ సలహాదారు ఎస్.దొన్నుదొర, పెదలబుడు చర్పంచ్ పి.దాసుబాబు,మాదలచర్పంచ్ కె.శ్రీను,తెలుగు మహిళనాయకురాలు బి.బి లక్ష్మీ, గిరిజన సంఘం కార్యదర్శి పి.రామన్న,ఉపాధ్యక్షుడు కె.రామారావు.సీఐటీయూ కార్యదర్శి పి.బలదేవ్ తదితరులు మరియు అధికసంఖ్యలో ఆదివాసీల పాల్గొన్నారు.

# కార్తికేయ 2 ఓ అద్భుతమైన చిత్రం.... హీరో నిఖిల్

**- ఈనెల 13న చిత్రం విడుదల - శ్రీ కృష్ణుని ద్వారకా అంశంగా చిత్రం. - శరత్ థియేటర్లలో ట్రైలర్ విడుదల**



శ్రీ కృష్ణుని ద్వారకా ఇతి వృత్తం గా కార్తికేయ 2 చిత్రం రూపొందించినట్లు హీరో నిఖిల్ చెప్పారు. కార్తికేయ 2 చిత్రం ట్రైలర్ శరత్ థియేటర్లో మంగళవారం చిత్ర యూనిట్ సభ్యులు విడుదల చేశారు. ఇక్కడ థియేటర్లో ప్రేక్షకులు ముందు ట్రైలర్ విడుదల చేసి కాసేపు ప్రేక్షకులు తో ముచ్చటించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో హీరో నిఖిల్ మాట్లాడుతూ కార్తికేయ 1 చిత్రం సుబ్రహ్మణ్యం స్వామి కథనం పై రూపొందించామని ప్రేక్షకులు ఎంతో ఆదరించారు అని చెప్పారు. కార్తికేయ 2 శ్రీ కృష్ణుని ద్వారకా నగరం అంశం తో రూపొందించామని చెప్పారు. సాంకేతిక పరంగా అద్భుతమైన విజువల్స్, ఎమోషన్స్, ప్రేమ, యాక్షన్ ఇందులో ఉన్నాయి అన్నారు. తమ సినిమా ను శ్రీ కృష్ణుడు ముందు కు నడిపించారు అని షూటింగ్ ఆద్యంతం ఎన్నో అద్భుతాలు జరిగాయి అన్నారు. ఈ చిత్రం కోసం ఎన్నో కొత్త లొకేషన్ లలో షూట్ చేశామన్నారు. దర్శకుడు చందూ మొండేటి అత్యద్భుతమైన తీర్చి దిద్దారు. ఈ నెల 13న చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నామని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ కార్తికేయ 2 చిత్రం తనకు ఎంతో ప్రత్యేకం అన్నారు. ప్రేక్షకులు సినిమా చూసినంత సేపు తర్వాత ఏమి జరుగుతుందో అని ఉద్వేగానికి గురౌతారు అన్నారు. చిత్ర నటులు శ్రీనివాస్ రెడ్డి, హర్ష మాట్లాడుతూ ఇంత గొప్ప చిత్రం లో తాము నటించడం ఆనందంగా ఉంది అన్నారు. ప్రేక్షకులు విజయ వంతం చేయాలని కోరారు.

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ లో రూపొందించిన "కార్తికేయ - 2" చిత్రం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మంచి కథతో రూపొందించామని చిత్ర హీరో హీరోయిన్లు నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. ప్రమోషన్ లో భాగంగా చిత్ర బృందం విశాఖకు వచ్చింది. ఈ సందర్భంగా సంగం శరత్ థియేటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కార్తికేయ -1 చిత్రాన్ని ప్రేక్షకులు ఎంతో ఆదరించారని, అంతకుమించి కార్తికేయ - 2 ఉంటుందన్నారు. ద్వారకలోని శ్రీ కృష్ణుడు గుడి చుట్టూ జరిగే కథాంశం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించామని, అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 13న థియేటర్స్ లో కార్తికేయ - 2 చిత్రం విడుదలవుతుందని, అందరూ చూసి విజయవంతం చేయాలని ప్రేక్షకులను కోరారు. ఈ సమావేశంలో నటులు శ్రీనివాస్ రెడ్డి, హర్ష పాల్గొన్నారు.

# చెత్తతో మూయబడిన కొండగెడ్డ

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలో చెత్త నుంచి సంపద కేంద్రం వినియోగంలోకి తీసుకురాకపోవడంతో గ్రామంలో చెత్తంతా వేయడంతో కొండగెడ్డ కుదించుకుపోతుంది. వరి పొలాలకు సాగునీగు అందించే గెడ్డ రోజురోజుకి చెత్తతో కప్పి వేస్తుండటంతో రైతులు లబోదిబో మంటున్నారు. కోళ్ల వ్యర్థాలతో పాటు గ్రామంలో చెత్తను గెడ్డలో వేయడంతో పొలాలోకి వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గెడ్డ మూతపడకుండా కాపాడాలని కోరుతున్నారు.

# భీమిలి డైట్ లో ఆజాదీకా అమృత మహోత్సవ పోటీలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) ఆజాదీక అమృత మహోత్సవ్ లో భాగంగా భీమిలి జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్) లో ఛాత్రోపాధ్యాయులకు సంస్థ ప్రధానాచార్యులు యు. మాణిక్యం నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించారు. 5న దేశభక్తి గీతాలు, 6న ఏకపాత్రాభినయం, 7న వకృత్వం, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు అధ్యాపకులు జి.జి.ఎస్ నాగేశ్వరరావు, ఎస్.కె అల్లావుద్దీన్, ఎం. మహాలక్ష్మి, కె. మాధవి ల నిర్వహణలో జరిగాయి.

వీటిలో దేశభక్తి గీతాలు, ఏకపాత్రాభినయం, వకృత్వం,పోస్టర్ మేకింగ్ లలో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో గెలుపొందారు.

# ఇంధనం అప్పుగా ఇచ్చే రెపోస్ పే ప్రారంభం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): కేంద్రాన్ని అప్పుగా ఇచ్చే కాన్సెప్ట్ రెపోస్ పే ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు రెపోస్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఫిన్టెక్ ప్లాట్ఫామ్ అయినటువంటి రెపోస్ తన టెక్నాలజీ టూల్ అయిన డేటమ్ ద్వారా ఈ ఇంధన సరఫరా కార్యక్రమాన్ని సరికొత్తగా మొదలు పెట్టిందన్నారు.

సాంకేతికతతో ఇంధన సరఫరా కార్యక్రమం గా రెపోస్ పే నిలుస్తుందన్నారు. రెపోస్ ప్రధాన లక్ష్యం ఒక్కటే నని డేటమ్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంధనాన్ని (ప్రస్తుతానికి డీజిల్) డోర్ డెలివరీ చేయడం. భారతదేశం యొక్క పర్యావరణ వ్యవస్థను మరింత మెరుగు పర్చడంలో కీలక పాత్ర పోషిం చాల్సి ఉందన్నారు. రెపో యొక్క నిబద్ధత దీని ద్వారా మరోసారి రుజువైందని టెక్నాలజీ సాయంతో ఇప్పుడు వినియోగదారుల ఇంటి వద్దకే అన్ని రకాల ఇంధనాన్ని పంపే వ్యవ హారాన్ని మరింత సులభతరం చేసిందని దీని ద్వారా దేశ ఆర్థిక ప్రగతికి కూడా రెపోస్ కట్టుబడి ఉందనే విషయం కూడా మరోసారి చెప్పకనే చెప్పిందని తెలిపారు.

# ముమ్మరంగా వరినాట్లు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : వర్షాలు అనుకూలించడంతో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయ పనులను రైతులు ముమ్మరం చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో వరినాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు. ఏటా మండలంలో 1200 హెక్టార్లలో వరిసాగు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 300 హెక్టార్లలో వరినాట్లు వేశారు. మరో వారం రోజుల్లో నాట్లు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఘనంగా ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అచ్యుతాపురంలో సినిమా హీరో ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాలలో అభిమానులు కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పిఎస్టి పట్నాయక్, అభిమానులు అయ్యప్ప, భద్ర, నరేష్ వర్మ, శేఖర్, గోపి, రాకేష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసనసభ డిప్యూటీ స్పీకర్, విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి ని సత్కరించిన పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గాడు వెంకటప్పుడు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ ,విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన...

విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ ,భీమిలీ జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు సింగనబంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ

లక్ష్మీపురం గ్రామ శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు మజ్జివలస గ్రామ యువనాయకులు నీలాపు సూర్యనారాయణ, గాడు వెంకటరావు, పద్మనాభం పి ఏ సి ఎస్ కార్యదర్శి కనకల కోటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్‌పై చర్యలు మొదలు పెడితే వైకాపా సగం ఖాళీ

## తెదేపా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు



దిల్లీ: వైకాపాకు చెందిన హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌ను కాపాడేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని తెదేపా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆరోపించారు. మాధవ్ వ్యవహారంలో వైకాపా ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని.. భయపడుతున్నారా? అని నిలదీశారు. ఆయనపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు తెదేపా తరఫున ఫిర్యాదు చేశామని.. చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు.

అందుకే పక్కదోవ పట్టించే పనిలో ఉన్నారు..

"గోరంట్ల మాధవ్‌పై చర్యల విషయంలో వైకాపా నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందనా లేదు. వెంటనే బర్తరఫ్ చేయిస్తామని.. డిస్మిస్ చేస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఇప్పుడేమో ఆ విషయాన్ని నిర్వీర్యం చేసేందుకు అది ప్రైవేటు వ్యవహారమని మాట్లాడుతున్నారు. మాధవ్‌పై చర్యలు తీసుకుంటే.. అదే పార్టీలో ఉన్న సగానికి సగం మందిపైనా చర్యలు తీసుకోవాలని భయపడుతున్నారా? మాధవ్ ఒక్కరే కాదు. వైకాపా నేతల్లో చాలా మందిపై అత్యాచార కేసులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లలో చూశాం. అలాంటి నేతలను వైకాపా ప్రోత్సహిస్తోంది. మాధవ్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పి.. ఇప్పుడు ఆయన్ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ జగన్ ఆలోచనే. ఆయనకు ఎప్పుడూ రాజకీయమే ముఖ్యం తప్ప.. ప్రజలు, మహిళల ప్రయోజనాలు కాదనే విషయం అర్థమవుతోంది. మాధవ్‌పై చర్యలు మొదలు పెడితే వైకాపా సగం ఖాళీ అయిపోతుంది. అది గ్రహించే ఇప్పుడు మాటమార్చి ఆ విషయాన్ని పక్కదోవ పట్టించే పనిలో ఉన్నారు.

ఆ వీడియోపై మాట్లాడాలంటే మాకే సిగ్గుగా ఉంది.. కానీ..

ఒక ఎంపీ వీడియో అలా వస్తే మాకూ సిగ్గుచేటు. అందుకే ఈ వ్యవహారంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. ఓ వైపు ఆ వీడియోపై మాట్లాడాలంటే మాకే సిగ్గుగా ఉంది. కానీ మహిళల రక్షణ, పార్లమెంట్ గౌరవం కాపాడాల్సిన బాధ్యత సాటి ఎంపీలుగా మాపై ఉంది. ఇలాంటి వీడియోలు బయటకు వచ్చినపుడు ప్రజలుకు పార్లమెంట్‌పై ఉన్న నమ్మకం దిగజారిపోతుంది. అందుకే స్పీకర్‌కు ప్రత్యేకంగా ఓ లేఖ అందజేసి.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఎంపీపై చర్యలు తీసుకోవాలని కోరాం." అని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

ఎంపీ మాధవ్ ఓ మహిళతో నగ్నంగా వీడియో కాల్‌లో మాట్లాడుతున్నట్లున్న వీడియో ఇటీవల వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగింది. పలుచోట్ల తెదేపా నేతలు ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 8వ వేతన కమిషన్‌పై.. కేంద్రం క్లారిటీ..



దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకొచ్చే అవకాశాలున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. 8వ వేతన కమిషన్‌ను తీసుకురావాలన్న ప్రతిపాదనేదీ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ లోక్‌సభకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన కమిషన్‌ను సకాలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందా.. ఒకవేళ అలా అయితే 2026 జనవరి 1 నుంచి కొత్త కమిషన్‌ను అమలు చేసే అవకాశాలున్నాయా? అని విపక్షాలు అడిగిన ప్రశ్నకు పంకజ్ చౌధరీ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. "ప్రస్తుతానికి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద పరిశీలనలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల వాస్తవ విలువ తగ్గితే.. దానికి పరిహారంగా కరవు భత్యం (డీఏ) చెల్లిస్తున్నామని చౌధరీ ఈ సందర్భంగా తెలిపారు.

# గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తరం నియోజకవర్గం కు సంబంధించి పలు గృహ నిర్మాణాలు గురించి హౌసింగ్ అధికారులతో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు మంగళవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలుపై చర్చించారు. ముఖ్యంగా వాసుదేవ్ నగర్, ఏకలవ్య కాలనీ,పి.ఆర్ గార్డెన్స్ రజకల కాలనీ లలో లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం గురించి మరియు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ,26వ వార్డు నాయకులు పోతు సత్యనారాయణ,ఏఈ ప్రభ,గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు.. శ్రీశైలం జలాశయం 6గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం,** : కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో జలాశయం ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేశుల నుంచి ప్రాజెక్టుకు 1,73,695 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 884.85 అడుగుల నీరుంది. జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 214.36 టీఎంసీల నీరు ప్రాజెక్టులో ఉంది. స్పిల్ వే ద్వారా సాగర్‌కు 1,73,695 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్‌కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 63,046 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఆరుగేట్లు ఎత్తడంతో శ్రీశైలం ఆలయానికి వచ్చిన భక్తులు జలాశయం అందాలను తిలకిస్తున్నారు.

# మీకు మేమున్నాము



మధురవాడ (విజయభాను న్యూస్) మహా విశాఖ, ప్రజలకు నిత్యం అండగా ఉండే టీడీపీ నేడు పోలవరం ముంపు ప్రాంతాల బాధితులను మానవత్వంతో ఆదుకున్నరు. సోమవారం టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు నేతృత్వంలో భీమిలి తెదేపా ముఖ్య నాయకులు అందరూ కలిసి పోలవరం నియోజకవర్గం కుక్కునూరు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమై వారికి అందరికీ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం కోరాడ రాజబాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో ప్రాణ హాని లేకుండా చూడటమే కాక ముంపు ప్రాంతాల్లో ప్రజల అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. విశాఖ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల సంక్షేమం కోసం తెదేపా పార్టీ కృషిచేస్తుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు ఇప్పటికే అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా బాధితుల పక్షాన లేకపోవడం దారుణమన్నారు.

కార్యక్రమంలో మొల్లి లక్షణ రావు, వాండ్రాసి అప్పలరాజు, రెడ్డి సత్యన్నారాయణ, తెలుగు యువత పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి (కే వి ఆర్ క్యటరింగ్స్ అధినేత) గరే గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్రతకు, ప్రతిజ్ఞకు గుర్తుగా రక్షాబంధన్

## - మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



డాబాగార్డెన్స్(విజయభాను న్యూస్): స్త్రీ, పురుషుల మధ్య పవిత్రత, ప్రతిజ్ఞకు గుర్తుగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర మేయర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు.వైజాగ్ జర్నలిస్టుల ఫోరం,ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ముందుగానే రక్షాబంధన్ మహోత్సవ వేడుకలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు.ఒక మంచి వాతావరణం లో మీడియా ప్రతినిధుల సమక్షంలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు ద్రౌపది కూడ శ్రీ కృష్ణుడికి గాయం ఐనప్పుడు తన చీర కొంగు నుంచి ఒక ముక్క తీసి రక్ష కట్టడం జరిగింది అన్నారు.బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రారంభం నుంచి నేటి వరకు ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందని కొనియాడారు.ఇంత మంచి కార్యక్రమంలో తాను కూడా ఒక భాగం అవ్వడం సంతోషంగా ఉందన్నారు.వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. స్వచ్ఛమైన సోదర భావంతో చాలా అద్భుతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు.అన్నీ పండుగలు జర్నలిస్టులు కోసం నిర్వహిస్తూ వస్తున్నామన్నారు.అలాగే వీజేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా జర్నలిస్టుల పిల్లలకు స్కాలర్ షిప్ లను, మీడియా అవార్డ్ ను త్వరలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు.అదే విధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.విజేఎఫ్ సెక్రటరీ దాడి రవికుమార్ మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల కోసం ఒకరోజు ముందుగానే రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ సందర్భంగా నృత్య రూపకాలు ప్రదర్శించిన చిన్నారులను అలాగే వి జే ఎఫ్ ఉపాధ్యక్షుడు,కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజ్ పట్నాయక్ ను సత్కరించి అభినందించారు. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమంలో తాను అతిథిగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతోమందిలో స్ఫూర్తిని నింపుతున్నాయని అన్నారు.



బ్రహ్మకుమారీస్ హెచ్.బి.మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ బి.కె.రామేశ్వరి మాట్లాడుతూ స్త్రీ, పురుషుల మధ్య పవిత్ర దృష్టిని కలిగించే ఒక గొప్ప జాతీయ పర్వదినం రక్షాబంధనం అని చెప్పారు. భారత దేశంలో మనం జరుపుకునే ప్రతి పండుగ స్వచ్ఛత శుభ్రత,స్వచ్ఛత కు పత్రికలని పేర్కొన్నారు.కె వి.ఆర్.ఎస్టేట్ కె.ఎస్. రెడ్డి, డిప్లొమా ఎలక్ట్రిక్ ఇంజినీర్ ఏ.ఎస్.ఎస్.ఎన్. స్టేట్ ప్రెసిడెంట్ వి.వి.మహేశ్వర రెడ్డి, విజేఎఫ్ ఉపాధ్యక్షులు అర్.నాగరాజ్ పట్నాయక్, కార్య వర్గ సభ్యులు ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఈరోతి ఈశ్వర రావు.. గయాజ్ , గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ విద్యార్థులను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com